విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు : సీపీ


లబ్బీపేట(విజయవాడతూర్పు): మునిసిపల్ ఎన్నికల ఫలితాలు మంగళవారం విడుదల కానున్న నేపథ్యంలో గెలుపొందిన అభ్యర్థులు, వారి మద్దతు దారులు విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, డప్పు వాయిద్యాలతో కూడిన ప్రదర్శనలకు అనుమతి లేదని పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజాశాంతికి భంగం కలిగించేలా బాణసంచా కాల్చడం, అధిక శబ్దంతో కూడిన మైక్ సెట్లు, డీజేలను ఉపయోగించడం నిషిద్ధమని పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్, పోలీసు చట్టం 30 అమలులో ఉన్నాయని తెలిపారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ర్యాలీలు నిర్వహించినా, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, ఇతర వర్గాల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించినా సంబంధిత వ్యక్తులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.

ప్రజల భద్రతకు ప్రాధాన్యం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మురసు తుపాను నేపథ్యంలో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సోమవారం పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి క్షేత్రస్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాస్థాయి అధికారులకు సెక్టార్ల వారీగా బాధ్యతలు అప్పగించారు. బుడమేరు పరీవాహక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వెలగలేరు రెగ్యులేటర్ వద్ద పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బృందాల ఏర్పాటుశారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 91549 70454 నంబర్‌తో కమాండ్ కంట్రోల్ రూమ్ అన్ని వేళలా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

మురసుపై ఏపీ సీపీడీసీఎల్ అప్రమత్తం

- అన్ని సర్కిళ్లు, డివిజన్లలో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ముందస్తు చర్యలు
- ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి



మాట్లాడుతున్న పి.పుల్లారెడ్డి

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): మురసు తుపాను ప్రభావంతో బలమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో సిబ్బంది పూర్తి స్థాయి అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీ సీపీడీసీఎల్) సీఎండీ పి.పుల్లారెడ్డి తమ శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మురసు తుపాను నేపథ్యంలో సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని జిల్లాల విద్యుత్ అధికారులతో ఆయన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ.. తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో ఉండాలన్నారు. భారీ వర్షాలు, బలమైన గాలుల వల్ల విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు దెబ్బతినే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.

సాధ్యమైనంత త్వరగా సరఫరా పునరుద్ధరణ

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో సాధ్యమైనంత త్వరగా సరఫరాను పునరుద్ధరించేందుకు అవసరమైన సిబ్బంది, వాహనాలు, మరమ్మతు పరికరాలు, విద్యుత్ సామగ్రిని సిద్ధంగా ఉంచాలని పుల్లారెడ్డి సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. తుపాను పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఏపీ సీపీడీసీఎల్ పరిధిలోని అన్ని సర్కిల్, డివిజన్ స్థాయిలలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తుపాను ప్రభావం పూర్తిగా తగ్గి, పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకునే వరకు విద్యుత్ ఉద్యోగులు సెలవులు తీసుకోవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు చేపట్టేలా సిబ్బంది అన్ని వేళలా సిద్ధంగా ఉండాలని కోరారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, తెగిపడిన విద్యుత్ వైర్లు, స్తంభాలను తాకవద్దని పేర్కొన్నారు. విద్యుత్‌కు సంబంధించిన ఏ సమాచారాన్ని అయినా వెంటనే తమ సిబ్బందికి సమాచారాన్ని తెలపాలని పుల్లారెడ్డి కోరారు.

కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు

తుపాన్ నేపథ్యంలో విద్యుత్ సరఫరా అంతరాయాలు, అత్యవసర సమస్యలు, విద్యుత్ ప్రమాదాల సమాచారాన్ని తెలియజేసేందుకు జిల్లాల వారీగా కంట్రోల్ రూమ్ నంబర్ల

కృష్ణా జిల్లా	62817 09355
ఎన్టీఆర్ జిల్లా	94408 17561
బాపట్ల జిల్లా	92814 13774
గుంటూరు జిల్లా	94408 17526
ప్రకాశం జిల్లా	94408 17491
పల్నాడు జిల్లా	76610 19447

అత్యవసర విద్యుత్ సేవల కోసం టోల్ ఫ్రీ నంబర్: 1912

జనసేన మూకల అరాచకం

- కృష్ణలంకలోని మాజీ కార్పొరేటర్ ఇంటిపై అర్ధరాత్రి దాడి
- మద్యం మత్తులో పది మంది దాడికి పాల్పడిన వైనం
- బాధిత కుటుంబానికి దేవినేని అవినాష్ పరామర్శ



పల్లెం రవి ఇంట్లో సీసీ కెమెరాలో నమోదైన దాడి దృశ్యాలు పరిశీలిస్తున్న దేవినేని అవినాష్

లబ్బీపేట(విజయవాడతూర్పు): కృష్ణలంలో జనసేన నేతలు దాడులకు తెగబడ్డారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో పది మంది జనసేనకు చెందిన వారు మద్యం మత్తులో వైఎస్సార్ సీపీకి చెందిన మాజీ కార్పొరేటర్, బీసీ నాయకుడు పల్లెం రవి ఇంటిపై దాడికి వెళ్లారు. ఆయన ఉంటున్న రెండో అంతస్తుకు వెళ్లి తలుపులు బాదుతూ అరాచకం సృష్టించారు. ఆ సమయంలో రవి లేక పోవడంతో బయటకు వచ్చిన అతని భార్య, పిల్లలను దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురిచేశారు. అడ్డుకు నేందుకు వచ్చిన స్థానిక వ్యక్తిపైన దాడికి యత్నించారు. ఈ దృశ్యాలన్నీ ఆ ఇంటికి అమర్చిన సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

ఏంట్రా రెచ్చిపోతున్నావ్ అంటూ ఫోన్‌లో బెదిరింపులు

ఆదివారం పోలింగ్ ముగిశాక అర్ధరాత్రి సమయంలో మద్యం మత్తులో ఉన్న 27వ డివిజన్ జనసేన నుంచి పోటీ చేసిన అభ్యర్థి తరపు బంధువులు మాజీ కార్పొరేటర్ పల్లెం రవికి ఫోన్ చేశారు. 'బాగా ప్రచారం చేశారు. మీరే గెలుస్తారులే' అంటూ హేళనగా మాట్లాడుతూ దుర్భాషలాడారు. పల్లెం రవి స్పందించి పోలింగ్ ముగిసింది, మరో రోజులో ఫలితాలు వస్తాయిగా అని బదులివ్వగా, ఎంట్రా ఎక్కువగా మాట్లాడుతున్నావ్ అంటూ రెచ్చిపోయారు. బెదిరింపులకు భయపడేది లేదని రవి దీటుగా సమాధానం చెప్పడంతో ఆగ్రహించిన జనసేనకు చెందిన 10 మంది మద్యం మత్తులో అర్ధరాత్రి దాడికి తెగబడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఆ కుటుబాన్ని పరామర్శించారు. జనసేన నేతలు దాడులు సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలను పరిశీలించారు. భయపడ వద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని, పోలీసులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్ధరాత్రి వేళ తన భర్త లేని సమయంలో పలువురు మద్యం మత్తులో ఇంటికి వచ్చి తలుపులు బాదుతూ భయభ్రాంతులకు గురి చేశా రని రవి భార్య తేజేశ్వరి వాపోయారు. జనసేన నేత జయ, అతని అనుచరులు దాడికి తెగబడ్డారని పేర్కొన్నారు. జిలానీ అనే వ్యక్తి బూతులు తిట్టాడని, మద్యం మత్తులో ఇంటికి వచ్చి తన భార్య, పిల్లలను భయపెట్టారని మాజీ కార్పొరేటర్ రవి పేర్కొన్నారు. బీసీ కులం అని తనను కొట్టడానికి యత్నించారని, దాడికి తెగ బడిన ప్రతి ఒక్కరిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాని స్పష్టంచేశారు.

కార్తిక మాసంలో పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): కార్తిక మాసాన్ని పురస్కరించుకుని పలు పుణ్యక్షేత్రాలను సందర్శించుకునే యాత్రికుల కోసం రెండు ప్రత్యేక భారత్ గౌరవ్ పర్యాటక రైళ్లు నడపనున్నట్లు ఐఆర్‌సీటీసీ విజయవాడ ప్రాంతీయ అధికారి ఎం.రాజా సోమవారం ఒక ప్రకటలో తెలిపారు. అరుణాచలం దివ్య దర్శన యాత్ర పేరుతో ప్రత్యేక భారత్ గౌవర్ పర్యాటక రైలు నడుస్తుంది. ఈ నెల 23వ తేదీ నుంచి డిసెంబర్ ఒకటో తేదీ వరకు కొనసాగే ఈ యాత్రలో తిరువణ్ణామలైలోని అరుణాచల ఆలయం, రామేశ్వరంలోని రామనాథ స్వామి ఆలయం, మధురైలో మీనాక్షి అమ్మన్ ఆలయం, కన్యాకుమారిలో రాక్ మెమోరియల్, కుమారి అమ్మన్ ఆలయం, తిరుచ్చిలో శ్రీరంగ నాథస్వామి ఆలయం, తంజావూరులోని బృహదీశ్వర ఆలయం, చిదంబరంలో నటరాజ ఆలయం వంటి పుణ్యక్షేత్రాలను సందర్శించే అవకాశం కలిగించారు. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ రైలు విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు స్టేషన్లలో ఆగుతుంది.

సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర

సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర పేరుతో ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక భారత్ గౌరవ్ పర్యాటక రైలు పడపనుంది. ఈ నెల 10 నుంచి 20 వరకు జరిగే ఈ యాత్రంలో ఉజ్జయినిలోని మహాకాళేశ్వర జ్యోతిర్లింగం, ఓంకారేశ్వర జ్యోతిర్లింగ దర్శనం, ద్వారకలోని నాగేశ్వర్ జ్యోతిర్లింగం, ద్వారకాదీష్ మందిరం, బెట్ ద్వారక, సోమనాథ్ లోని సోమనాథ జ్యోతిర్లింగం, పుణెలోని భీమా శంకర్ జ్యోతిర్లింగం, నాసిక్ త్రింబకేశ్వర జ్యోతి ర్లింగం, ఛత్రపతి సంభాజీనగర్‌లోని గ్రిష్ణేశ్వర జ్యోతిర్లింగాల దర్శన అవకాశం కల్పించారు. సికింద్రాబాద్‌లో బయలుదేరే ఈ రైలు నాందేడ్, పుర్ణా జంక్షన్ మీదుగా వివిధ పుణ్యక్షేత్రాలకు చేరుకుంటుంది. ఆసక్తి కలిగిన యాత్రికులు విజయవాడ లోని ఐఆర్‌సీటీసీ కార్యాలయం, లేదా 92810 30714, 92814 95848, 76709 00698 ఫోన్ నంబర్లు, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

పేద విద్యార్థిని ఎంబీబీఎస్ చదువుకు తోడ్పాటు



పేద విద్యార్థిని ఝాన్సీకి ఇచ్చే ఆర్థికసాయం వివరాలు తెలుపుతున్న మానవత సభ్యులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్: నిరుపేద కుటుంబానికి చెందిన వైద్య విద్య విద్యార్థినికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అండగా నిలిచింది. ఎంబీబీఎస్ పూర్తి చేసేందుకు ఏటా రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం అందించనున్నట్లు ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన మేకల కాపరి మల్లయ్య కుమార్తె గూడేలి ఝాన్సీ నీట్ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకు సాధించి సిరిసిల్ల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందినట్లు ఇటీవల 'సాక్షి' టీవీలో ప్రసారమైన వార్తకు మానవత సభ్యులు స్పందించారు. కనీసం ఉండటానికి కూడా సరైన ఇల్లు లేని పరిస్థితుల్లో సొంతంగా నీట్ ప్రవేశ పరీక్షకు ప్రిపేర్ అవుతూనే, ఖాళీ సమయాల్లో తండ్రికి సాయంగా మేకలు కాపలా కాస్తూ ర్యాంకు సాధించినట్లు తెలుసుకున్న మానవత సభ్యులు చలించారు. మేకల కాపరి మల్లయ్యను మానవత రాష్ట్ర కన్వీనర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వర రావు ఫోన్‌లో సంప్రదించి, పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మానవత ద్వారా ఏటా లక్ష రూపాయల చొప్పున ఎంబీబీఎస్ చదువుకు ఆర్థిక సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం ఫీజుకు అవసరమైన రూ.1,07,200 ఝాన్సీ కుటుంబ బ్యాంకు ఖాతాకు జమ చేసినట్లు తెలిపారు. ఏటా ఆమె ఫీజును తామే చెల్లిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. మానవత హనుమాన్‌జంక్షన్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గంటా ఇందిరాదేవి, పాబోలు గణేష్, కోశాధికారి మరీదు వెంకటస్వామి, సీనియర్ సభ్యులు జన్యావుల సత్యనారాయణ, కేతినీడి జయప్రకాష్, నారగాని కొండలరావు, గంటా సత్యనారాయణ, నరహరిసెట్టి శ్రీధర్, వేగిరెడ్డి సూర్యానారాయణ, పొట్లూరి శేషాచలం పాల్గొన్నారు.

భర్తను రోకలిబండతో కొట్టి చంపిన మహిళ

పాలకొల్లు సెంట్రల్: ఓ మహిళ క్షణికావేశంలో రోకలిబండతో భర్తను కొట్టి చంపిన ఘటన పాలకొల్లు మండలంలో జరిగింది. రూరల్ పోలీసులు సోమవారం తెలిపిన వివరాల ప్రకారం.. పాలకొల్లు మండలంలోని దగ్గులూరు గ్రామానికి చెందిన చల్లా సూర్యమల్లేశ్వరరావుకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు చల్లా సూర్యప్రకాష్ (45) ఉన్నారు. అందరికీ వివాహాలయ్యాయి. 20 ఏళ్ల క్రితం కృష్ణా జిల్లా బంటుమిల్లికి చెందిన కాసా వాణిత్రిపురతో సూర్యప్రకాష్‌కు పెళ్లయింది. వారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. సూర్యమల్లేశ్వరరావు భార్య మూడేళ్ల క్రితం చనిపోవడంతో కుమారుడు సూర్యప్రకాష్ వద్దే ఉంటున్నారు. సూర్యప్రకాష్ వస్త్ర వ్యాపారం చేసి ఆర్థికంగా నష్టపోయి మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో భార్యాభర్తలు తరచూ గొడవపడుతుండేవారు. ఏడాది కాలంగా సూర్యప్రకాష్ అత్తమామలు వచ్చి ఇక్కడే ఉంటున్నారు. వ్యాపారంలో నష్టపోయి ఆర్థిక భారాన్ని తట్టుకోలేకపోతున్నానని, వెంటనే మీ అమ్మానాన్నలను వాళ్ల ఇంటికి పంపించేయాలని సూర్యప్రకాష్ భార్యతో తరచూ గొడవపడుతుండేవాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం సూర్యప్రకాష్ బయటకెళ్లి టిఫిన్ చేసి ఇంటికి వచ్చాడు. కొద్దిసేపటికే లోపల నుంచి కొడుకు కేకలు వినిపించడంతో.. సూర్యమల్లేశ్వరరావు ఏమిటా అని వెళ్లి చూశాడు. ఆ సమయంలో సూర్యప్రకాష్ రెండు చేతులను కోడలు తండ్రి కాసా లోకేశ్వరరావు వెనక్కి విరిచి పట్టుకోగా.. వాణి త్రిపుర రోకలిబండతో భర్త తలపై బలంగా కొట్టింది. సూర్యమల్లేశ్వరరావు అడ్డుకోగా కోడలి తల్లి బసవకోటమ్మ ఆయనను పక్కకు తోసివేసింది. సూర్య ప్రకాష్ తలపై మోది హత్య చేసిన అనంతరం ముగ్గురూ అక్కడి నుంచి పరారయ్యారు. సూర్యమల్లేశ్వరరావు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి సూర్యప్రకాష్‌ను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెంది నట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి సూర్యమల్లేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

ముగిసిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఆర్ఎం మోహిత్ సోనాకియా

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): దక్షిణ కోస్తా రైల్వే విజయవాడ డివిజన్‌లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముగింపు వేడుకలు సోమవారం జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఆర్ఎం మోహిత్ సోనాకియా మాట్లాడుతూ.. ప్రజా సేవలో సమగ్రత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతోనే డివిజన్‌లో విజిలెన్స్ వారోత్సవాల ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పరిపాలనలో అప్రమత్తత ప్రాముఖ్యత, నైతిక ప్రవర్తన, అవినీతి నివారణలో ఉద్యోగుల సామూహిక బాధ్యతను వివరిస్తూ దక్షిణ కోస్తా రైల్వే డెప్యూటీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకట కారుణ్య పీపీటీ ప్రెజెంటేషన్ ఇచ్చారు. రైల్వే ఉద్యోగులు, జాక్ అండ్ జిల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం, ఐకాన్ స్కూల్ విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

అక్రమ మద్యం కేసులో బెయిల్ షరతులపై కౌంటర్

విజయవాడలీగల్: అక్రమ మద్యం కేసులో దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి తరపున బెయిల్ షరతులను సడలించాలని కోరుతూ ఏసీబీ న్యాయస్థానంలో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రాసిక్యూషన్ న్యాయవాదులు సోమవారం కౌంటర్ దాఖలు చేశారు. తదుపరి విచారణను న్యాయమూర్తి ఈ నెల 9వ తేదీకి వాయిదా వేశారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుడివాడరూరల్: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఈ నెల ఒకటో తేదీ ఉదయం ఆరు గంటల సమయంలో జరిగింది. గుడివాడ రైల్వే ఎస్ఐ మహబూబ్ షరీఫ్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు, నిడమానూరు రైల్వేస్టేషన్ల మధ్య సుమారు 50 ఏళ్ల వయసు గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని చనిపోయాడు. మృతుడి ఒంటిపై రెడ్, బ్లూ, వైట్ కలర్ చెక్స్ ఫుల్ హ్యాండ్స్ షర్ట్, బ్రౌన్ కలర్ ప్యాంట్ ఉన్నాయి. మృతుడి ఆచూకీ తెలిసిన వారు 92475 85713, 98662 21412 సెల్ నంబర్లలో సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

పిల్లి దుర్గాప్రసాద్ ఎన్‌కౌంటర్ కేసులో తీర్పు వాయిదా

విజయవాడలీగల్: దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో సంచలనం సృష్టించిన వి.దుర్గాప్రసాద్ అలియాస్ పిల్లి దుర్గాప్రసాద్ ఎన్‌కౌంటర్ కేసులో సోమవారం 8వ అదనపు జిల్లా న్యాయస్థానంలో విచారణ జరిగింది. రిటైర్డ్ డీఎస్పీ రత్నరాజు సహా మరో ఇద్దరు న్యాయస్థానంలో హాజరయ్యారు. ఇరుపక్షాల న్యాయవాదుల వాదనలు పూర్తయ్యాయి. న్యాయమూర్తి ఎన్.పద్మావతి తీర్పును ఈనెల 11వ తేదీకి వాయిదా వేశారు.

గొర్రెలు కాసేందుకు వెళ్లి వృద్ధురాలి మృత్యువాత

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): గొర్రెలు కాసేందుకు వెళ్లిన వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో పిల్ల కాలువలో శవమై తేలిన ఘటన కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపేట పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. కొత్తూరు తాడేపల్లి లంబాడీ తండాకు చెందిన వృద్ధురాలు ఇస్లావతు సోమ్లా తన కుమారుడు వెంకటేశ్వరరావు వద్ద ఉంటోంది. వెంకటేశ్వరరావు లారీ డ్రైవర్‌గా జీవిస్తున్నాడు. సోమ్లాతో పాటు అజ్మీరా మోహనరావు కలిసి రోజూ గొర్రెలు మేపుతూ ఉంటారు. ఆదివారం ఉదయం సోమ్లా గొర్రెలను మేతకు తోలుకెళ్లింది. సాయంత్రం ఆరు గంటల కల్లా గొర్రెలతో ఇంటికి వచ్చే సోమ్లా రాత్రి ఎనిమిది గంటలయినా రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం గాలించారు. గ్రామం సమీపంలోని కిబాయి కుంట వద్ద పిల్ల కాలువలో సోమ్లా బోర్లాపడి మృతి చెంది ఉంది. సోమ్లాతో వెళ్లిన మోహనరావు కనిపించకపోవడంతో అనుమానాలు వ్యక్తం చేస్తూ మృతుడి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 83328 35007

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

1 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: శ్రీ మాన్యాల వి.ఎన్. జనార్ధన రావు, తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం.24-28/6-13, ఫ్లాట్ నెం.401, 4వ అంతస్తు, మణికంఠ ప్లాజా, విజయవాడ - 520003. వేరొక చిరునామా: డి.నెం.9-1-21, వేముల వారి సందు, బ్రాహ్మిన్ వీధి, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520001. వారు డిమాండ్ నోటీసు తేది.30-09-2025 ప్రకారం తేది.30-09-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.42,63,158/- (అక్షరాల నలభై రెండు లక్షల అరవై మూడు వేల నూట యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.01.10.2025 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.26-11-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూల్: ఎన్.టి.ఆర్. జిల్లా (పూర్వం కృష్ణా జిల్లా) విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ విలేజ్ పోర్షన్ తాలూకు రీ-సర్వే నెం.18/4 రు. అసెస్మెంట్ నెం.1073233061రు దాఖలా... 1వ ప్రతి స్థల వివరం: తూర్పు : దేవరపల్లి వరదయ్య గారి ఆస్తి - అ.42-లు, దక్షిణం: అ.33-0 లు వెడల్పు గల రోడ్డు - అ.62-0లు, పడమర : అ.33-0లు వెడల్పు గల రోడ్డు - అ.42-0 లు, ఉత్తరం : అమరావు పునీత గారి వల్ల కందగట్ల విశ్వనథ్‌గారు క్రయం పొందిన ఆస్తి- అ.62-0లు. యీ హద్దుల మధ్య గల మొత్తం చ.గ.290-0లు లేక చ.మీ.242-81ర్ల స్థలములో మీకు విక్రయించిన అనిర్దిష్టపు మరియు అవిభాజ్యపు చ.గ.29-0లు లేక చ.మీ.24.247 ర్లు. స్థలమున్నూ..

2వ ప్రతి కట్టడ వివరం: పై 1వ ప్రతి దాఖలా మొత్తము స్థలములో "మహదేవ్ రెసిడెన్సీ' అను పేరుతో నిర్మించిన రెసిడెన్షియల్ అపార్టుమెంట్స్‌లో నాల్గవ అంతస్తులో ఫ్లాట్ నెం.401రు దాఖలా ఆస్తి కృష్ణాజిల్లా, విజయవాడ జెఎస్ఆర్ఓ వద్ద రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 5872/2023, తేది.15.05.2023 ప్రకారం శ్రీ మాన్యాల వి.ఎన్. జనార్ధన రావు, తండ్రి : వెంకటేశ్వరరావు గారికి చెందినది. హద్దులు: తూర్పు : స్టెయిర్‌కేస్, కామన్ కారిడార్ మరియు లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై
యీ హద్దుల మధ్య చ.అ.800లు ప్లింతేరియా, చ.అ.110లు కామన్ ఏరియా, చ.అ.122లు కారు పార్కింగ్ ఏరియా విత్ డ్రైవ్-వేతో గా గల ఫ్లాటు కట్టడములున్నూ, యిందలి ఎలక్ట్రికల్ సర్వీసు మీటరు, దాని సెక్యూరిటీ డిపాజిట్‌తో సహా, సదరు మొత్తం అపార్టుమెంట్స్‌కు సంబంధించిన స్టెయిర్‌కేస్, కామన్ ఏరియాస్, కామన్ కారిడార్స్, కామన్ వాటర్, డ్రైనేజ్, లిఫ్ట్ వగైరా ఉమ్మడి వసతులు మరియు వనరుల యందు జాయింటు వాడకపు హక్కులతో సహా.,
ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి యొక్క ఫోటోలు మరియు వీడియోల కొరకు "www.baanknet.com" వెబ్‌సైట్‌ను సందర్శించి, ఆస్తి ఐడి : SBIN64267MANYALA తో వెతకవచ్చును. Latitude & Longitude: 16.5471901N 80.6359334E

రిజర్వు ధర : రూ.35,00,000/- ధరావత్తు : రూ.3,50,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

2 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: శ్రీ పంతం రాంబాబు, తండ్రి : శ్రీ పి. సూర్యనారాయణ, డి.నెం. 9-116, వానపల్లి వారి వీధి, ద్వారపూడి, తూర్పుగోదావరి జిల్లా - 533341. వారు డిమాండ్ నోటీసు తేది.16-06-2025 ప్రకారం తేది.16-06-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.47,69,936/- (అక్షరాల నలభై ఏడు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) + తేది.17.06.2025 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.26-11-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

ఏ-షెడ్యూల్: కృష్ణా జిల్లా, శ్రీ విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన కానూరు గ్రామ రీ సర్వే నెం.176/1 రు సబ్ డివిజన్ కాబడిన దరిమిలా రీ సర్వే నెం.176/1ఏ రూ దాఖలా ప్లాట్లు నెం.13, 14, 15రు దాఖలా చ.గ.849.0లు స్థిరాస్తి నివేశన స్థలమునకు హద్దులు: తూర్పు : ప్లాటు నెం.22, 23, 24ర్లు దాఖలా ఆస్తి, దక్షిణం: ప్లాటు నెం.12రు దాఖలా ఆస్తి, పడమర : అ.33-0లు వెడల్పు గల పంచాయితీ రోడ్డు, ఉత్తరం : ప్లాటు నెం.16రు దాఖలా ఆస్తి. యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.849.0 లు లేక చ.మీ.709.87లు స్థిరాస్తి నివేశన స్థలములో అనిర్దిష్టపు జాయింటు హక్కునకు రాగల చ.గ.42లు చ.మీ 35.11ర్లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ.

బి-షెడ్యూలు: డిటో నెంబర్లు దాఖలా, పైన తెలిపిన ఏ-షెడ్యూలు దాఖలా స్థలములో నిర్మించబడిన "శ్రీ సాయి బాలాజీ" అను పేరు గల గృహ సముదాయములో గ్రౌండు ఫ్లోర్, ఫ్లాట్ నెం.103రు దాఖలా ప్లాటు యావత్తు ఆస్తి పటమట ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.295/2019, తేది.09-01-2019 ప్రకారం శ్రీ పంతం రాంబాబు, తండ్రి : శ్రీ పి. సూర్యనారాయణ గారికి చెందినది. హద్దులు: తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం: లిఫ్ట్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ప్లాటు నెం.102 రు దాఖలా ఆస్తి.
యీ హద్దుల మధ్య చ.అ.851లు ప్లింతేరియా మరియు చ.అ.150లు కామన్ ఏరియా, మరియు చ.అ.130.0లు పార్కింగ్‌లు వెరశి చ.అ.1131లు గా గల గ్రౌండు ఫ్లోర్, ఫ్లాట్ నెం.103రు దాఖలా ప్లాటున్నూ, అందుకు అమర్చబడిన యావద్విశిష్ట యినుప, కలప సామానులు వగైరాలతో సహాయున్నూ, కరెంటు సర్వీస్ మరియు కామన్ కారిడార్, పార్కింగ్, మెట్లు, శానిటరీ, వాటర్, డ్రైనేజీ వగైరాల యందు మరియు సదరు "శ్రీ సాయి బాలాజీ"నకు సంబంధించిన యావత్తు జాయింటు హక్కులతో గల అనిర్దష్టపు జాయింటు హక్కులతో సహాయున్నూ, నాకు గల యావత్తు యాజీమెంటు హక్కులతో సహా.
ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి యొక్క ఫోటోలు మరియు వీడియోల కొరకు "www.baanknet.com" వెబ్‌సైట్‌ను సందర్శించి, ఆస్తి ఐడి : SBIN64267PANTHAM తో వెతకవచ్చును. Latitude & Longitude: 16.507237° 80.681296°

రిజర్వు ధర : రూ.27,50,000/- ధరావత్తు : రూ.2,75,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 26-11-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది:03-11-2026 నుండి 25-11-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు స్టేటటరీ/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
తేది: 30-10-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**
ఉప్పలూరు బ్రాంచ్, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్

చరాస్తుల అమ్మకం కొరకు ఇ.-వేలం అమ్మకం ప్రకటన

హైపోథికేషన్ నోటీసు క్రింద చరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన చరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసుకొనుటకు సదరు చరాస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఋణగ్రహీత/ హామీదారు/ తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	ఏవేని తెలిసిన ఋణభారములతో గల చరాస్తి యొక్క సంక్షిప్త వివరములు	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల	చరాస్తి యొక్క తనిఖీ తేది & సమయం
ఋణగ్రహీత : కెజెఆర్ ఫ్లైయాష్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ కుంచం జయరాజు, 5-98, ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521456. ప్రొప్రైటర్ : శ్రీ కుంచం జయరాజు, తండ్రి : అర్జయ్య 6-17/1, మూర్తి హాస్పిటల్, ఇబ్రహీంపట్నం, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521456.	M/s. VE COMMERCIAL VEHICLE LTD EICHER PRO 6048 S CWC BS VI Model: 2023 Year of Registration: 2023 Vehicle Registration No : AP 39 UP 1155 స్వాధీనత స్వభావం: భౌతిక	తేది.31.10.2026 నాటికి రూ.54,73,087.70 పై + తేది.01.11.2026 నుండి ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి	27-11-2026 సమయం : మ॥02.00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు	రిజర్వు ధర: రూ.10,00,000/- ధరావతు: రూ.1,00,000/- బిడ్ పెంపుదల రూ.25,000/-	తేది.20-11-2026, సమయం : ఉ॥11.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు https://baanknet.com కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, మొబైల్ నెం.7032379544 ను సంప్రదించగలరు.
తేది : 02-11-2026, ప్రదేశం : ఉప్పలూరు సం/- సీనియర్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

సాక్షి ఉద్యోగ అవకాశాలు ప్రతి మంగళ, శుక్రవారములలో

PRISM PHARMA INDIA PVT.LTD
www.prismpharma.in
Medical Representatives for VIJAYAWADA
Company having specialty products in DGO, DCH segment, Experience or Fresh graduates, Salary negotiable for right candidates. Call for Interview to Regional Manager : 9677219407

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940 AdA[B-779894]

■ 10th & ఇంటర్ ఫెయిల్ అయ్యారా! అక్టోబర్‌లో ఎగ్జామ్‌లో పాస్ అవ్వండి ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా Degree, PG, MBA, MCA, భవ్య అకాడమీ, (Since: 2001). ✆ 99486 65678 [B-98]

ప్రకటన గోరంత! స్పందన కొండంత!!
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం * షరతులు వర్తిస్తాయి
✦ అద్దెకు ✦ అమ్మకం ✦ రియల్ ఎస్టేట్ ✦ ఫర్నీచర్స్ ✦ ఆటోమొబైల్స్ ✦ కంప్యూటర్స్ ✦ సర్వీసెస్ ✦ కావలెను
ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా నాలుగు లైన్లు రూ. 600/- ప్రతి అదనపు లైను రూ. 125/- +5% GST
పద్మ ఆర్కేడ్ బిల్డింగ్, రుక్మిణి రైస్‌మిల్‌రోడ్, మలబార్‌గోల్డ్ ఎదురు రోడ్, లబ్బీపేట, విజయవాడ.
సాక్షి క్లాసిఫైడ్స్
ఫోన్ : 99122 20347

Real Estate

PLOT FOR SALE
■ బంపర్ ఆఫర్.. బంపర్ ఆఫర్. కేవలం సెంటు 2 లక్షలకే అవకాడో ఫామ్‌ల్యాండ్ పామర్రు ఏరియా కురుమద్దాలి ప్రాంతంలో లభించును. ✆ 94922 32834 [B-773844]

Services

GOLD FINANCE
■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 83338 33368 [B-374]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.